# తన్ను తాను

**దేవుని జీవము గల నామమునకు మహిమ కలుగును గాక !**

**ప్రభువునందు ప్రియ సహోదరుడా, సహోదరి మన ఆత్మీయ జీవితంలో ముందుకు సాగి వెళ్ళాలంటే యేసయ్య జీవితాన్ని పరిశీలిస్తే మనం ఎలా నడుచుకోవాలో అర్థమౌతుంది గనుక మొదట యేసయ్య "తన్ను తాను" ఏమి చేసుకున్నాడో వాక్యములో చూద్దాం .**

## I. *యేసు తన్ను తాను :*

1. **తగ్గించుకున్నాడు :**

* **ఫిలిప్పి 2:8 -** మరియు, ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా సిలువమరణము పొందు నంతగా విధేయత చూపినవాడై **తన్ను తాను తగ్గించుకొనెను**

2. **సంతోషపరచుకొనలేదు :**

* **రోమా 15:3 -** క్రీస్తుకూడ తన్ను తాను **సంతోషపరచుకొనలేదు** గాని నిన్ను నిందించువారి నిందలు నామీద పడెననుఅని వ్రాయబడియున్నట్లు ఆయనకు సంభవించెను .

3. **అప్పగించుకొనెను :**

* **Galatians(గలతీయులకు) 2:20** - నేను క్రీస్తుతో కూడ సిలువ వేయబడియున్నాను; ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు. నేనిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి, **నా కొరకు తన్ను తాను అప్పగించుకొనిన దేవుని కుమారునియందలి విశ్వాసము వలన జీవించుచున్నాను.**
* **ఎఫెసి 5:2** క్రీస్తు మిమ్మును ప్రేమించి, పరిమళ వాసనగా ఉండుటకు మనకొరకు తన్ను తాను దేవునికి **అర్పణముగాను బలిగాను అప్పగించుకొనెను**; ఆలాగుననే మీరును ప్రేమగలిగి నడుచుకొనుడి.
* **1 పేతురు 2:23** ఆయన దూషింప బడియు బదులు దూషింపలేదు; ఆయన శ్రమపెట్టబడియు బెదిరింపక, న్యాయముగా తీర్పు తీర్చు **దేవునికి తన్ను తాను అప్పగించుకొనెను.**

* **Ephesians(ఎఫెసీయులకు) 5:25,26,27 -** పురుషులారా, మీరును మీ భార్యలను ప్రేమించుడి. అటువలె క్రీస్తుకూడ సంఘమును ప్రేమించి, అది కళంకమైనను ముడతయైనను అట్టిది మరి ఏదైనను లేక పరిశుద్ధమైనదిగాను, నిర్దోషమైనదిగాను మహిమగల సంఘముగాను ఆయన తనయెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని, **వాక్యముతో ఉదక స్నానముచేత దానిని పవిత్రపరచి, పరిశుద్ధపరచుటకై దానికొరకు తన్నుతాను అప్పగించుకొనెన**

* **Galatians(గలతీయులకు) 1:4 -** మన తండ్రియైన దేవుని చిత్త ప్రకారము క్రీస్తు మనలను ప్రస్తుతపు దుష్టకాలములోనుండి విమోచింపవలెనని **మన పాపముల నిమిత్తము తన్నుతాను అప్పగించుకొనెను.**

4. **అర్పించుకొనెను :**

* **హెబ్రీ 7: 28** ఈయన ఆ ప్రధానయాజకులవలె మొదట తన సొంత పాపములకొరకు తరువాత ప్రజల పాపముల కొరకును దినదినము బలులను అర్పింపవలసిన అవసరము గలవాడు కాడు **తన్ను తాను అర్పించు కొన్నప్పుడు ఒక్కసారే యీ పనిచేసి ముగించెను.**

* **హెబ్రీ 9:14** నిత్యుడగు ఆత్మద్వారా **తన్నుతాను దేవునికి నిర్దోషినిగా అర్పించు కొనిన క్రీస్తుయొక్క** రక్తము, నిర్జీవక్రియలను విడిచి జీవముగల దేవుని సేవించుటకు మీ మనస్సాక్షిని ఎంతో యెక్కువగా శుద్ధిచేయును.

* **Titus(తీతుకు) 2:14 -** ఆయన సమస్తమైన దుర్నీతినుండి మనలను విమోచించి, సత్క్రియలయందాసక్తిగల ప్రజలను తన కోసరము పవిత్ర పరచుకొని తన సొత్తుగా చేసికొనుటకు తన్నుతానే మనకొరకు అర్పించుకొనెను.

* **Hebrews(హెబ్రీయులకు) 9:26 -** అట్లయినయెడల జగత్తుపునాది వేయబడినది మొదలుకొని ఆయన అనేక పర్యాయములు శ్రమపడవలసివచ్చును. అయితే **ఆయన యుగముల సమాప్తియందు తన్నుతానే బలిగా అర్పించుకొనుటవలన పాపనివారణ చేయుటకైయొక్క సారే ప్రత్యక్షపరచబడెను**.

5. సజీవునిగా కనుపరచుకొనెను :

* **అ. కా. 1:3** ఆయన శ్రమపడిన తరువాత నలువది దినములవరకు వారి కగపడుచు దేవుని రాజ్యవిషయములనుగూర్చి బోధించుచు, అనేక ప్రమాణములను చూపి వారికి **తన్నుతాను సజీవునిగా కనుపరచుకొనెను.**

6. రిక్తునిగా చేసికొనెను :

* **Philippians(ఫిలిప్పీయులకు) 2:7 -** మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, **తన్ను తానే రిక్తునిగా చేసికొనెను.**

7. మహిమ పరచుకొనలేదు :

* **Hebrews(హెబ్రీయులకు) 5:5 -** అటువలె **క్రీస్తుకూడ ప్రధాన యాజకుడగుటకు తన్నుతానే మహిమపరచుకొనలేదు గాని** నీవు నా కుమారుడవు, నేను నేడు నిన్ను కనియున్నాను. అని **ఆయనతో చెప్పినవాడే ఆయనను మహిమపరచెను.**

**యేసుక్రీస్తు తన్నుతాను ఏమేమి చేసుకున్నాడో వాక్యంలో చూసాం. అలాగే మనలో ప్రతి ఒక్కరు తన్నుతాను ఏమి చేసుకోవలెనో వాక్యములో గమనిద్దాం.**

## *II. మనలో ప్రతివాడు తన్ను తాను:*

1. హెచ్చించుకొనకూడదు

* **మత్తయి 23:12** తన్నుతాను హెచ్చించు కొనువాడు తగ్గింపబడును; తన్నుతాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడును.

* **మత్తయి 18:4** కాగా ఈ బిడ్డవలె **తన్నుతాను తగ్గించుకొనువాడెవడో** వాడే పర లోకరాజ్యములో గొప్పవాడు.

2. ఎంచుకొన తగినదానికంటే ఎక్కువగా ఎంచుకొనకూడదు.

* **రోమా 12: 3** **తన్నుతాను ఎంచుకొనతగినదానికంటె ఎక్కువగా ఎంచుకొనక**, దేవుడు ఒక్కొకనికి విభజించి యిచ్చిన విశ్వాస పరిమాణప్రకారము, తాను స్వస్థబుద్ధిగలవాడగుటకై తగినరీతిగా తన్ను ఎంచుకొనవలెనని, నాకు అను గ్రహింపబడిన కృపనుబట్టి మీలోనున్న ప్రతి వానితోను చెప్పుచున్నాను.




3. **పరీక్షించుకొనవలెను:**

* **1 కొరింథీ 11:28** కాబట్టి ప్రతి మనుష్యుడు **తన్ను తాను పరీక్షించుకొనవలెను**; ఆలాగుచేసి ఆ రొట్టెను తిని, ఆ పాత్రలోనిది త్రాగవలెను.

4. **పవిత్ర పరచుకోవాలి:**

* **2 తిమోతి 2:21** ఎవడైనను వీటిలో చేరక **తన్ను తాను పవిత్ర పరచుకొనినయెడల** వాడు పరిశుద్ధపరచబడి, యజమానుడు వాడుకొనుటకు అర్హమై ప్రతి సత్కార్యమునకు సిద్ధపరచబడి ఘనత నిమిత్తమైన పాత్రయై యుండును.

5. **ఇహలోకమాలిన్యము తనకంటకుండ కాపాడుకోవాలి:**

* **యాకోబు 1:27** తండ్రియైన దేవునియెదుట పవిత్రమును నిష్కళంకమునైన భక్తి యేదనగా దిక్కులేని పిల్లలను విధవరాండ్రను వారి యిబ్బందిలో పరామర్శించు టయు **ఇహలోకమాలిన్యము తనకంటకుండ తన్ను తాను కాపాడుకొనుటయునే.**

6. **మోసపరచుకొనకూడదు:**

* **1 కొరింథి 3:8** ఎవడును **తన్ను తాను మోసపరచుకొనకూడదు** మీలో ఎవడైనను ఈ లోకమందు . తాను జ్ఞానినని అనుకొనిన యెడల, జ్ఞాని అగునట్లు వెఱ్ఱివాడు కావలెను.
* **Galatians(గలతీయులకు) 6:3** - **ఎవడైనను వట్టివాడైయుండి తాను ఎన్నికైన వాడనని యెంచుకొనినయెడల తన్ను తానే మోసపరచుకొనును.**

7. **ఉపేక్షించుకోవాలి:**

* **లూకా 9:27** మరియు ఆయన అందరితో ఇట్లనెను ఎవడైనను నన్ను వెంబడింప గోరినయెడల **తన్ను తాను ఉపేక్షించుకొని**, ప్రతిదినము తన సిలువను ఎత్తికొని నన్ను వెంబడింపవలెను.

8. **ప్రత్యేకించుకొనవలెను:**

* **సంఖ్యా 6:2** పురుషుడేగాని స్త్రీయేగాని యెహోవాకు నాజీరగుటకు ఎవరైనను మ్రొక్కుకొని **తన్ను తాను ప్రత్యేకించు కొనిన యెడల** వాడు ద్రాక్షారస మద్యములను మానవలెను.




9. **తగ్గించుకోవాలి :**

* **Luke(లూకా సువార్త) 14:11 -** తన్నుతాను హెచ్చించుకొను ప్రతివాడును తగ్గింపబడును; **తన్నుతాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడునని చెప్పెను.**

10. ***మెచ్చుకొనకూడదు:***

* **2 Corinthians(రెండవ కొరింథీయులకు) 10:18 -** ప్రభువు మెచ్చుకొనువాడే యోగ్యుడు గాని **తన్ను తానే మెచ్చుకొనువాడు యోగ్యుడుకాడు.**

11. **గొప్పచేసికొనకూడదు :**

* **Jeremiah(యిర్మీయా) 48:26 -** మోయాబు **యెహోవాకు విరోధముగా తన్నుతాను గొప్పచేసికొనెను** దాని మత్తిల్లజేయుడి మోయాబు తన వమనములో పొర్లుచున్నది **అది అపహాస్యమునొందును.**

12. **అణచుకోవాలి :**

**Genesis(ఆదికాండము) 43:31** - అప్పుడు **అతడు ముఖము కడుగుకొని వెలుపలికి వచ్చి తన్నుతాను అణచుకొని,** భోజనము వడ్డించుడని చెప్పెను.

13. **సిద్ధపరుచుకోవాలి :**

* **Revelation(ప్రకటన గ్రంథము) 19:7 -** ఆయనను స్తుతించుడి, **గొఱ్ఱెపిల్ల వివాహోత్సవ సమయము వచ్చినది,ఆయన భార్య తన్నుతాను సిద్ధ పరచుకొనియున్నది**; గనుక మనము సంతోషపడి ఉత్సహించి ఆయనను మహిమ పరచెదమని చెప్పగా వింటిని.

**కాబట్టి మనము ఎలా జీవించాలో వాక్యము తెలియజేసింది . అయితే మనుష్యులు తమ్మును తాము ఏమి చేసుకుంటున్నారో వాక్యములో పరిశీలిద్దాం.**

## *III. ఐతే కొందరు తమ్మును తాము :*

1. **గాయపరచుకుంటున్నారు :**

**Mark(మార్కు సువార్త) 5:5 -** వాడు ఎల్లప్పుడును రాత్రింబగళ్లు సమాధులలోను కొండలలోను కేకలువేయుచు, **తన్నుతాను రాళ్లతో గాయపరచుకొనుచు నుండెను**

**EX:-** ఈ రోజుల్లో అనేకులు Smoking, Drinking, Over-eating, Adultery తో తమ శరీరాలను తమమే గాయపరచుకుంటున్నారు.

2. పొగడుకుంటున్నారు :

**Proverbs(సామెతలు) 12:9 -** ఆహారము లేకయున్నను తనను తాను పొగడుకొను వానికంటె దాసుడుగల అల్పుడు గొప్పవాడు.

3. కాముకత్వానికి అప్పగించుకుంటున్నారు:

**Ephesians(ఎఫెసీయులకు) 4:19 -** వారు సిగ్గులేనివారైయుండి నానావిధమైన అపవిత్రతను అత్యాశతో జరిగించుటకు తమ్మునుతామే కాముకత్వమునకు అప్పగించుకొనిరి.

4. అమ్ముకొంటున్నారు :

**1 Kings(మొదటి రాజులు) 21:25 -** తన భార్యయైన యెజెబెలు ప్రేరేపణచేత యెహోవా దృష్టికి కీడుచేయ తన్ను తాను అమ్ముకొనిన అహాబువంటి వాడు ఎవ్వడును లేడు.

**EXAMPLE : -** ఈ రోజుల్లో అనేకమంది తమ దేహాన్ని, వ్యక్తిత్వాన్ని, జ్ఞానాన్ని, సలహాలను, అధికారాన్ని ధనము కోసం అమ్ముకుంటున్నారు.

5. హెచ్చించుకొనుచున్నారు :

**2 Thessalonians(రెండవ థెస్సలొనీకయులకు) 2:4 -** ఏది దేవుడనబడునో, ఏది పూజింపబడునో, దానినంతటిని ఎదిరించుచు, దానికంతటికిపైగా వాడు తన్ను తానే హెచ్చించుకొనుచు, తాను దేవుడనని తన్ను కనుపరచుకొనుచు, దేవుని ఆలయములో కూర్చుండును గనుక ఏవిధముగానైనను ఎవడును మిమ్మును మోసపరచ నియ్యకుడి.

6. కీడు చేయుటకు ఓదార్చుకొనుచున్నారు :

**Genesis(ఆదికాండము) 27:42 -** రిబ్కా తన పెద్దకుమారుడైన ఏశావు మాటలనుగూర్చి వినినప్పుడు ఆమె తన చిన్న కుమారుడైన యాకోబును పిలువనంపి అతనితో ఇట్లనెను ఇదిగో నీ అన్నయైన ఏశావు నిన్ను చంపెదనని చెప్పి నిన్ను గూర్చి తన్ను తాను ఓదార్చుకొనుచున్నాడు.

7. నిర్భయముగా పోషించుకొనుచున్నారు :

**Jude(యూదా) 1:12 -** వీరు నిర్భయముగా మీతో సుభోజనము చేయుచు, తమ్మును తాము నిర్భయముగా పోషించుకొనుచు. మీ ప్రేమవిందులలో దొంగ మెట్టలుగా ఉన్నారు. వీరు గాలిచేత ఇటు అటు కొట్టుకొనిపోవు నిర్జల మేఘములుగాను, కాయలు రాలి ఫలములు లేక, రెండు మారులు చచ్చి వేళ్లతో పెల్లగింపబడిన చెట్లుగాను,




ఉపవాసము ఉండవలసిన దినాలలో కూడా ఇలాంటి వారు మూడు పూటలా తినుచు, త్రాగుచు దైవ భయము లేకుండా జీవిస్తున్నారు.

కాబట్టి వాక్యము బోధిస్తున్నట్లు మనలో ప్రతివాడు తాను ఏ విధంగా జీవించాలో నేర్చుకున్నాము. అలా జీవించే ధన్యత యేసయ్య మనకందరికి దయచేయును గాక.... ఆమేన్.